# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 15 జనవరి 2024 8 పేజీలు


## దేవుడు అందరి వాడు రాజకీయాలకు వాడుకోవడం సరికాదు



2లో...

# సంక్రాంతి కోలాహలం

### ముంగిళ్లలో రంగవల్లుల కళకళలు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: ముత్యాల ముగ్గులు, రత్నాల గొబ్బెమ్మలు పతంగుల హంగామా, గంగిరెద్దుల కోలాహలం, హరిదాసు కీర్తనలతో సాంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి పండుగ. మూడు రోజుల సంక్రాంతి పర్వదినంలో భాగంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ప్రజలు భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. పట్టణాలతో పాటు పల్లెల్లోని ఆయా ఆలయాల్లో వైభవంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సూర్యుడు భూమధ్య రేఖకు దిగువన ఉన్న దక్షిణాయనం ముగించుకొని మకర రాశిలోకి ప్రవేశిస్తూ ఉత్తరాయణం ప్రారంభించే పుణ్యకాలంలో మకర సంక్రాంతిని జరుపుకోవడం సాంప్రదాయం.



2 లో..





### రామగుండం కమిషనరేట్ పరిధిలో

# చైనా మాంజా నిషేధం

2లో...



- నిబంధనలకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించినా ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు
- రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరీ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో చైనా మాంజపై నిషేధం ఉందని, ఎవరైనా చైనా మంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమిషనర్ రెమారాజేశ్వరీ హెచ్చరించారు.

2లో...

## సింగరేణి ఆర్జీ 2 ఏరియాను సందర్శించిన డైరెక్టర్ ఆపరేషన్స్



# సంక్రాంతి కోలాహలం

మొదటి పేజీ తురువాయి..

ప్రతి ఇంటా ఉదయాన్నే రేగుపళ్లు, నువ్వులు కలిపిన నీళ్లతో అభ్యంగన స్నానం చేసి ఇష్ట దేవతలను పూజించడం ఆనవాయితీగా లోగిళ్లల్లో శోభాయామానంగా రంగవల్లులు తీర్చిదిద్ది పౌష్యలక్ష్మిని అపూర్వంగా స్వాగతించారు. శాస్త్రీయంగా ఆవుపేడతో కలిపి చల్లి రంగురంగుల ముగ్గులు వేసి వాటిలో ఆవుపేడతో చేసిన గొబ్బెమ్మలను ఉంచారు. గొబ్బెమ్మల చుట్టూ పూలు, రేగిపళ్లు, నవధాన్యాలను పసుసు, కుంకుమలు వేసి పూజించారు. కొత్త ధాన్యాలతో చేసిన పిండివంటలను ఆరగించడం ఈపండుగ ప్రత్యేకత. సంక్రాంతి పర్వదిన వేళ ముంగిట్లో రథ ముగ్గు,రంగవల్లులను తీర్చిదిద్దారు.రథం ముగ్గు ద్వారా సూర్య భగవానున్ని స్వాగతిస్తున్నట్లు మన పూర్వికుల విశ్వాసం.కొత్తవరి అన్నం పొంగలి చేసి ఆరగించడం ఈపర్వం విశిష్టత.కొత్త అల్లుళ్లు సంక్రాంతి పర్వదినం ముత్తయిదువలు సంక్రాంతి నోములు నోముకుంటారు.మరుసటి రోజు ఇరుగు పొరుగు వారికి నమ్మకం నోములు వాయినంగా ఇచ్చిపుచ్చుకుంటారు.పట్టణాల్లో రంగులు సంక్రాంతి నోముల సందడి గరిక,ఆవుపేడ,నవధాన్యాలు,బంతిపూలు సైతం విక్రయిస్తారు. పల్లె, పట్టణవాసులతో సంక్రాంతి భోభను సంతరించుకుంటుంది.వైభవంగా భోగి పండుగ వేడుకలను నిర్వహించుకున్నారు.అలాగే ముగ్గులు మన సంస్కృతి సాంప్రదాయాలను అతీతంగా మకర సంక్రాంతి మనకు ముగ్గుల పండుగ ఇంటి ముందు ముగ్గులు వేసే ఆచారం పూర్వకాలం నుంచే ఉంది.ఉదయాన్నే నిద్రలేచి ముంగిట్లో ముగ్గులు వేయడం తెలుగు రాష్ట్రాల్లో భారతీయ హిందువులందరికీ దినచర్య.ముగ్గులు అష్టలక్ష్ములకు స్వాగతం పలకడానికి ముంగిట్లో అలంకరించిన ముగ్గులే మన సాంప్రదాయం.

# దేవుడు అందరి వాడు రాజకీయాలకు వాడుకోవడం సరికాదు

మొదటి పేజీ తురువాయి..

**- బిజెపి మత రాజకీయ మార్కెటింగ్ ఆపాలి**

**- వేములవాడ రాజన్నను దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్**





**వేములవాడ, ప్రభాతవార్త:** దేవుడు అందరివాడని... రాజకీయాలకు వాడుకోవడం సరికాదని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. భోగి పండుగ సందర్భంగా కుటుంబ సమేతంగా వేములవాడకు చేరుకున్న మంత్రికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం కోసం ఆలయంలోకి చేరుకున్న మంత్రికి అర్చకులు, ఆలయ అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. కోడె మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వర్షాలు సమృద్ధిగా పడి రైతులు బాగుండాలని స్వామివారిని వేడుకున్నానని అన్నారు. దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకోవడంపై మండిపడ్డారు. హిందు సంస్కృతి ఉన్న ప్రతీ ఒక్కరూ దేవుళ్లను గౌరవిస్తారని, బిజెపి మాత్రం దేవుడు తమ సొంతం అన్నట్లుగా వ్యవహరిస్తోందని అన్నారు. దేశంలో ఆరు శాస్త్రాలు, 18 పురాణాలు, 12 ద్వాదశ, 12 జ్యోతిర్లింగాలు, 4వేదాలు, నలుగురు జగద్గురులు ఉన్నటువంటి దేశంలో వాళ్ల చేతుల మీదుగా రామాలయం ప్రారంభం చేయాల్సి ఉండగా, ప్రధాన మంత్రి చేయడం బాధాకరమని అన్నారు. పవిత్ర భారత దేశంలో దేవుళ్లను రాజకీయాలకు వాడుకుంటున్నారని ప్రశ్నిస్తే కాంగ్రెస్ హిందువులకు వ్యతిరేకమంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ప్రతిష్ట దిగజారుతున్న ఇంకా రాజకీయం చేయడం సిగ్గు చేటని అన్నారు. పార్లమెంట్‌లో ఆదాని, అంబాని గురించి ప్రశ్నిస్తే బిజెపి దగ్గర సమాధానం లేదని ఎద్దేవ చేశారు. రాత్రి కంటే ముందే రాజన్న ఆలయ అభివృద్ధిపై విటిడిఎ సమావేశం నిర్వహిస్తామని అన్నారు. రాజీవ్ గాంధీ రాముడు చరిత్రను వెలుగు దేశాన్ని గుర్తు చేస్తూ వేములవాడ రాజన్న ఆలయయ అభివృద్ధిపై చిత్తశుద్ధితో ఉన్నామని, అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్, వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక రమేష్, ముడికె చంద్రశేఖర్, సాగరం వెంకటస్వామి, కనికరపు రాకేష్, తూము మధు, గణేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముదిరాజ్ జెండా ఆవిష్కరణ

## - ముఖ్య అతిథిగా హాజరైన

## జిల్లా ఫిషరీస్ చైర్మన్ చొప్పరి రామచంద్ర

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలం తెర్లమద్ది గ్రామంలోముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ జెండా ఆవిష్కరణ శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా ఫిషరీస్ చైర్మన్ చొప్పరి రామచంద్రం , జిల్లా బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి హాజరయ్యారు. మండల అధ్యక్షుడు పిట్ల రాంగోపాల్, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ గాడిచర్ల దేవయ్యలతో కలిసి ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహాత్మ జ్యోతి బాపూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి కొబ్బరి కాయలు కొట్టారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ యువత బాగా చదివి మహాత్మ జ్యోతిబాపూలే చూపిన మార్గంలో నడవాలని అన్నారు. పట్టుదలతో చదివి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అన్నారు. ఉద్యోగులు సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, కష్టపడి చదివి మంచి ఉద్యోగం సాధించి, మీ తల్లిదండ్రుల గౌరవాన్ని నిలబెట్టాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఈర్ల రాజ మల్లయ్య, కట్ట బాపు రావు, పిషరీస్ గ్రామ అధ్యక్షుడు కొనయగిరి పర్శురాం, పుట్ట చంద్రయ్య, చడా శ్రీనివాస్, గూడెం ఉప సర్పంచ్ శ్రీకాంత్ తదితరులున్నారు. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు.



# రామగుండం కమిషనరేట్ పరిధిలో చైనా మాంజా నిషేధం

మొదటి పేజీ తురువాయి..



సంక్రాంతి సందర్భంగా చైనా మంజా ఎక్కువగా విక్రయించే దుకాణాలపై అధికారులు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని సిపి తెలిపారు. చైనా మంజా వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, చైనా మంజాను ఉపయోగించి గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు ప్రమాదానికి గురవుతున్నారని, అదే క్రమంలో గాలి పటాలు ఎగురవేసే వ్యక్తులు కూడా ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకం ఉన్నాయని, ఈ నేపథ్యంలో చైనా మంజాను నిషేధించడం జరిగిందని అన్నారు. చైనా మంజాపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించిందని, పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమని, చైనా మంజాను అమ్మితే ఏడేళ్ల జైలు, 10వేల రూపాయల జరిమానా కూడా ఉంటుందని తెలిపారు.

# వైభవంగా గోదా రంగనాథుల కల్యాణం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని తిరుమల తిరుపతికి ప్రతిరూపంగా కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో ఆదివారం గోదా రంగనాథుల స్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ మూర్తులకు అభిషేకం చేసి, అలంకరించి, ఆలయం ముందు భాగంలో ఏర్పాటు చేసిన మండపంలో స్వామివారి కల్యాణాన్ని అర్చకులు కందాలై వెంకట రమణాచార్యులు, వేద పండితులు సమక్షంలో వైభవంగా నిర్వహించారు. కల్యాణాన్ని తిలకించేందుకు గ్రామస్తులే కాకుండా చుట్టూ పక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కోరిన కోరికలు తీర్చే కొండంత దేవం గోదా దేవి రంగ నాయకుల కల్యాణ దర్శనం చేసుకున్న వారికి సంతాన సౌభాగ్యాలతోపాటు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు పాడి పంటలను కుటుంబాలకు సమృద్ధిగా ప్రసాదిస్తారని మంచి నమ్మకముంది. కల్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణం గోవింద నామ స్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మినారాయణ, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# జోడో యాత్ర విజయవంతానికి ఆలయంలో పూజలు

చెన్నారావుపేట, జనవరి 14, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ యువనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో న్యాయ్ యాత్ర విజయవంతం కావాలంటూ మండలంలోని లింగగిరి గ్రామంలో కార్యకర్తలు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండో విడుత జోడో యాత్ర చేపట్టిన నేపథ్యంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక శ్రీలక్ష్మినర్సింహస్వామి జాతర వద్ద పూజలు చేశారు. అంతేగాక యువ నాయకులు సప్పిడి నరేష్ ఆలయం క్రింది మెట్టు నుండి గుట్టపై ఉన్న ద్వజ స్థంబం వరకు కొరివి దండాలు తీసి ప్రత్యేక మొక్కులు నిర్వహించారు. ఇందుకు ఆ పార్టీ శ్రేణులు తరలివచ్చి నరేష్‌ను అభినందించి రాహుల్‌గాంధీ ఆకాంక్ష నెరవేరాలంటూ వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు చిందం కుమార్, ఓరుగంటి ప్రభాకర్‌రావు, సల్మాన్, సప్పిడి సాగర్, అనుముల సుధాకర్, దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త

# ఆన్‌లైన్ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఏసిపి ఎల్. జీవన్ రెడ్డి



జమ్మికుంట, ప్రభాత వార్త:

సైబర్ క్రైమ్, ఆన్‌లైన్ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా లోన్ యాప్స్‌తో జాగ్రత్తగా ఉండాలని హుజురాబాద్ ఏసిపి ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు. ఆదివారం జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో పట్టణ సిఐ బర్పాటి రమేష్ తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.... చదువుకున్న, నిరుద్యోగ అమాయక యువకులే లక్ష్యంగా కొంతమంది కేటుగాళ్ళు ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్నారని వీరి పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు. దీంతో అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు మనం చూస్తున్నామని, అలాంటి దుస్థితి మనకు రాకుండా ఉండాలంటే జాగ్రత్తగా ఉండాలని, వీలైనంత వరకు ఎలాంటి యాప్స్ ను దూరంగా ఉంచాలని ఆయన ప్రజలకు సూచించారు. ఇందుకు ఉదాహరణగా గత పది రోజుల క్రితం జమ్మికుంట మున్సిపాలిటీ కి చెందిన ఒక వ్యక్తి తనకు ఒక లక్ష రూపాయలు అవసరమున్నదని ఫేస్‌బుక్ ఓపెన్ చేసి లోన్ ఆప్స్ ను సంప్రదించి లక్ష రూపాయలు రుణం కావాలని, తన సమాచారాన్ని వారికి ఇవ్వగా ఇండియా బుల్స్ అనే ఒక ఫైనాన్స్ కంపెనీ పేరుతో అతనికి ఒక లోన్ సాంక్షన్ లేటర్ ను పంపించి మీకు లోన్ మంజూరు అయిందని, అతనికి కంగ్రాజులేషన్స్ తెలుపుతూ ఒక లెటర్ ని పంపారని అది నమ్మిన బాధితుడు వారు అడిగిన విధంగా పలు విడతలుగా ఒక లక్ష 23వేల 323 రూపాయలను వారికి వివిధ బ్యాంకుల్లో డిపాజిట్స్ చేసినట్లు ఆయన తెలిపారు. లోన్ కావాలంటే ఇన్సూరెన్స్ కట్టాలి, జీఎస్టి కట్టాలి, ఆర్‌బిఐ జీఎస్టి కట్టాలి అంటూ వివిధ బ్యాంక్‌ల్లో అతని చేత డబ్బులు కట్టించుకుని చివరకు మోసం చేయడంతో బాధితుడు లబోదిబో అంటూ పోలీసులను ఆశ్రయించినట్లు ఆయన తెలిపారు. చదువుకున్న విద్యావేత్తలు కూడా సైబర్ నేరాలకు బలవుతున్నారని ఇక సామాన్య ప్రజలు పరిస్థితి చెప్పనవసరం లేదని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా ఉండాలంటే ఎలాంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరికి కూడా ముందుగా డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని, మీకు రుణం కావాలంటే మీ స్థానిక బ్యాంక్‌లో సంప్రదించి తీసుకోవాలని, ఇలాంటి గుర్తింపు లేని సంస్థల ద్వారా లోన్లు ఇస్తానంటే నమ్మి మోసపోవద్దని ఆయన తెలిపారు. ఎవరైనా ఆన్‌లైన్ మోసాలకు బలై డబ్బులు పోగొట్టుకుంటే వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఐ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందించిన దార్ల కీర్తన సందీప్



సిరిసిల్ల టౌన్, జనవరి 14, ప్రభాతవార్త :

మృతుని కుటుంబానికి వార్డు కౌన్సిలర్ దార్ల కీర్తన సందీప్ బియ్యాన్ని అందజేశారు. సిరిసిల్ల పట్టణంలోని 34వ వార్డులో తడక శంకరయ్య కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించారు. వార్డుకు చెందిన నాయకుల చేతుల మీదుగా ఈ బియ్యాన్ని మృతుని కుటుంబానికి అందజేశారు. ఆపద సమయంలో వార్డు కౌన్సిలర్ కీర్తన సందీప్ అండగా ఉంటూ సేవ చేస్తున్నారని పలువురు వార్డు ప్రజలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొశెట్టి తాడూరు రమేష్, పెండెం లక్ష్మీనారాయణ, అనుగుల హనుమాండ్లు, కోడం రాజు, తెల్ల లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## కాకర్లపల్లిలో పెద్దమ్మ తల్లి బోనాలు



మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో యాదవ కులస్థుల ఆధ్వర్యంలో ఆదివారం పెద్దమ్మతల్లి బోనాలు మహిళలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఒగు గ కళాకారులు డోలు చప్పుళ్లతో ఇంటింటికి మహిళలు బోనాలు ఎత్తుకుని శివసత్తులతో పెద్దమ్మతల్లి గుడికి చేరుకుని గుడి చుట్టు ప్రదిక్షణలు చేస్తూ గుడిముందు ఒగ్గు కళాకారులతో పట్నాలు వేసి బోనాలు చెల్లించారు. అనంతరం పెద్దమ్మతల్లికి మొక్కులు చెల్లించు కున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు కన్నెబో యిన కుమారస్వామి, కన్నబోయిన ఓదెలు, కన్నెబోయిన కొమురయ్య, మాదరబోయిన వెంకటేష్, కత్తయ్య,, గట్టయ్య, రాజయ్య, సదానందంతో పాటు యాదవ కులస్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు బిక్ష



మంథని - ప్రభాతవార్త

అయ్యప్ప భక్తులు మండల దీక్ష చేపట్టి ఇరుముడి కట్టుకుని శబరిమలైకి వెళ్లే స్వాములకు ఆదివారం డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో బిక్ష ఏర్పాటు చేశారు. దేవాలయంలో కొద్దిసేపు భజన చేసిన అనంతరం అయ్యప్ప స్వాములకు బిక్ష ఏరా ్పటుచేశారు. అయ్యప్ప స్వాము లకు బిక్ష ఏర్పాటు చేసినందుకు సతీష్ దంపతులకు అయ్యప్ప స్వాములు గురుస్వామి భ ద్రయ్య, రాజేషం శాలువకప్పి సన్మానించారు.

## పెద్దమ్మ తల్లి మొక్కులు చెల్లించుకున్న నాయకులు

మంథని - ప్రబాతవార్త

మంథని మండలం కాకర్ల పల్లి గ్రామంలో ఆదివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన పెద్దమ్మతల్లి బోనాల్లో కాంగ్రెస్ నాయకులు



మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమ్మతల్లి దయతో అందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, సోషల్‌మీడియా ఇంచార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్, మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ ఆజీంఖాన్, నాయకులు మాచిడి రాము, కన్నెబోయిన ఓదెలు, కుమార స్వామి, బాస్కర్ల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముని అక్షింతలు కార్యక్రమం విజయవంతం



జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో గత వారం రోజుల నుండి ప్రతి ఇంటికి అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ చేయడం జరిగింది. గ్రామ ప్రజలు అయోధ్య రామున్ని భక్తి శ్రద్ధలతో కొలుస్తూ,ఈ రోజుతో విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని రామునిపై భక్తిని చాటుకున్నారు.

## రోడ్డు వేశారు కానీ మొరం పోయడం మరిచారు



జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండలలం కుమ్మరికుంట నుండి పెద్దపల్లి వెళ్లే రహదారికి మొరం పోయడాన్ని మరిచిపోయారు. తరచుగా వెళ్లే వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇకనైనా రోడ్డు కాంట్రాక్టర్ రోడ్డుకు ఇరువైపులా మొరాన్ని పోయించి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని గ్రామప్రజలు కోరుతున్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం సంక్రాంతి

## - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త:



సంక్రాంతి పర్వదినం సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనంగా నిలుస్తుందని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. సంక్రాంతి సందర్భంగా ఆయన నియోజకవర్గంలోని ప్రజలకు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, నాయకులకు, మహిళలకు శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. పూర్వకాలం నుండి వస్తున్న పండగలను సాంస్కృతులను భవిష్యత్ తరాలకు అందించాలని అన్నారు. నేటి నవీన నాగరికత యుగంలో కూడా మనము సంప్రదాయాలతో పాటు పండుగలను గౌరవించాలని అన్నారు. సంక్రాంతి పర్వదినం తెలుగు రాష్ట్రాలలో పెద్ద పండుగఅని అన్నారు. అందరికి బోగి, కనుమ, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటా ముంగిళ్లలో కల్లపి చల్లి వేసే ముగ్గులలో అర్థం ఉంటుందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో అయురారోగ్యాలతో ఉండాలని కోరారు.

## రోడ్డుపై గుంతలను పూడ్చిన యువకులు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన పలువురు యువకులు చొప్పదండ ధర్మారం ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడి పలు ప్రమాదాలు జరగడంతో వారు స్పందించి రోడ్డుపై గుంతలను సిసితో పూడ్చివేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ శివారులో ఖమ్మరిఖాన్‌పేట్ క్రాస్ రోడ్ దాటిన తర్వాత రోడ్డుపై గుంతలు ఏర్పడి పలు ప్రమాదాలు జరుగగా వారు స్పందించి స్వంత ఖర్చులతో ఇసుక, కంకర, సిమెంటు తో గుంతలను పూడ్చి తమవంతు సమాజ సేవా చేశారు. ఈ కార్యక్రమంలో యువత నాయకులు జిట్ట కుమార్, మహ్మద్ చాంద్‌పాషా, న్యాయవాది పిల్లలమర్రి మారుతి, ఎలిగేటి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఈ యువకులను పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

# తిరుపతి హనుమాన్ చాలిసా పారాయణానికి జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు

**చొప్పదండి ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో శ్రీ శ్రీ శ్రీ దుర్గప్రసాద్ స్వామీజి ఆధ్వర్యంలో నిర్వహించే హనుమాన్ చాలిసా పారాయణానికి చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు సేవాదళ్ బృంద నాయకురాళ్లు దండే రమాదేవి, రవీందర్ ఆధ్వర్యంలో కోటి హనుమాన్ చాలిసా పారాయణానికి వెళ్లారు. ఈ మేరకు అయోధ్యలో నిర్వహిస్తున్న శ్రీ రామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా కోటి హనుమాన్ చాలిసా పారాయణ మహయజ్ఞంలో భాగంగా ఏడు కొండలు, ఏడు రాత్రులు, ఏడు నిద్రలతో సప్తహ అఖండ హనుమాన్ చాలిసా పారాయణానికి తిరుపతి నుండి జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులకు అహ్వానం అందడంతో వారు కన్యకా పరమేశ్వరి దేవాలయం నుండి శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయం వరకు శోభయాత్ర నిర్వహించి తిరుపతికి బయలుదేరారు. విశ్వహిందూ పరిషత్ మండలశాఖ అద్యక్షులు పడకంటి కృష్ణ మాట్లాడుతూ తిరుపతి నుండి కోటి హనుమాన్ చాలిసా పారాయణానికి జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులకు అహ్వానం అందడం అభినందనియమని అన్నారు. పారాయణానికి వేళ్లే ప్రతి ఒక్కరి కుటుంబాలలో సుఖ సంతోషాలు వెల్లి విరాయాలని అన్నారు. దైవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు



కొల్లూరి ఆనందం, నలుమాచు సుధాకర్, కటకం మల్లికార్జున్, బొల్లం సాంబమూర్తి, కొత్తపల్లి లక్ష్మణ్‌బాబు, చీకట్ల లచ్చయ్య, డోలక్ రాజు, చిలుకునూరి లక్ష్మిరాజం, సుమిత్రమ్మ, సరోజన, గాజుల రమాదేవి, విజయలక్ష్మి, జయలక్ష్మి, శారద, దండే సత్తమ్మ, సుబద్ర, పలువురు జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు పాల్గోన్నారు.

## తెలంగాణ తొలి సిఎం కెసిఆర్ నాయకత్వంలో మన సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ తొలి సిఎం కెసిఆర్ నాయకత్వంలో మన సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట వేశారని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ భోగి మంటలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకోవాలని అన్నారు. గత జ్ఞాపకాలను వదలడానికి పాత వస్తువులను భోగి మంటల్లో వేస్తారని చెప్పారు. రామగుండం ప్రజలంతా సిరి సంపదలతో ఆయురారోగ్యాలతో వర్ధిలాలని అన్నారు. రామగుండం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన గంగిరెద్దుల విన్యాసాలు పలువురిని ఆకట్టుకుఆన్నాయి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు బొడ్డు రవీందర్, అచ్చ వేణు, మెతుకు దేవరాజ్, తోకల రమేష్, చెలకలపల్లి శ్రీనివాస్, దొమ్మేటి వాసు, నూతి తిరుపతి, నీరటి శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావణ , ఓదెలు, స్వప్న, రమ్య యాదవ్, సందీప్ తదితరులున్నారు.



## కొండగట్టులో వైభవంగా గోదా రంగనాయకుల కళ్యాణోత్సవం





**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారి సన్నిధిలో ఆదివారం శ్రీ గోదా దేవి రంగనాయకుల వారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హజరై గోదా దేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ స్వామివారి ఉత్సవమూర్తులకు కళ్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించగా అనంతరం చొప్పదండి ఎమ్మెల్యే సత్యం కి శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటేష్ తో అర్చకులు, సిబ్బంది, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంకు రాజన్న ఆలయ ఉద్యోగు సంఘం ఘన సన్మానం



**వేములవాడ, ప్రభాతవార్త:** బిసి వెల్ఫేర్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకునేందుకు శనివారం వచ్చిన సందర్భంగా ఆలయ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు సిరిగిరి శ్రీరాములు, నాయకులు గోలి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## రామగుండం ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గ ప్రజలకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మకర సంక్రాంతి శుభాకాంక్షలను తెలిపారు. ఆదివారం భోగి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ పాత నిర్బంధపు చీకట్లను రూపు మాపే కొత్త కాంతులు ఇంటింటా వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సూర్యుడు కొత్త ప్రయాణం, కొత్త మార్పునకు నాంది పలకాలని, సంక్షేమంతోపాటు అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలని అన్నారు. భోగ భాగ్యాలను అందించే భోగి, కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి, కనుమ పండగలు అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు తదితరులున్నారు. ప్రజా పాలనలో స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలు సంతోషంగా పండుగ సంబురాలు జరుపుకోవాలని అన్నారు. సకల జన హితానికి, ప్రగతి పథానికి కాంగ్రెస్ ప్రభుత్వంకట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు.

## సేవ చేసే భాగ్యం కలిగించినందుకు ధన్యవాదాలు

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- ఘన స్వాగతం పలికిన గంబీర్‌పూర్, బొమ్మెన ప్రజలు

**కథలాపూర్, ప్రభాతవార్త:** ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించినందుకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని ప్రభుత్వ విప్, ఎమె ్మల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఎమె ్మల్యేగా ఎన్నికై మొదటి సారిగా మండలంలోని గంబీర్‌పూర్, బొమ్మెన గ్రామానికి వచ్చిన ఆది శ్రీనివాస్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా విజయానికి అహర్నిశలు కృషి చేసిన ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. కథలాపూర్, మేడిపల్లి ప్రజల చిరకాల వాంఛ కలిగోట సూరమ్మ చెరువు రిజర్వాయర్, కొచ్చెరువు, తా ండ్రియాల-గంబీర్‌పూర్ బ్రిడ్జీ పనులతో పాటూ మిగితా పనులను దశల వారిగా పూర్తి చేయిస్తానన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 24గంటల్లో చాకచక్యంగా దొంగను పట్టుకున్న ముస్తాబాద్ పోలీసులు





- కేసును చేధించడంలో సిసి కెమరాలు దోహదం
- అరెస్ట్ వివరాలను వెల్లడించిన సిఐ సదన్

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ఈ నెల 11న ముస్తాబాద్ పట్టణంలో తాళం వేసి ఉన్న బిట్ల వెంకటేశం అనే వ్యక్తి ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డ దొంగను ముస్తాబాద్ పోలీసులు చాకచక్యంగా 24గంటల్లో పట్టుకున్నారు. ఈ నెల 11న రాత్రి బిట్ల వెంకటేశం ఇంట్లో చోరీ జరిగినట్లు, రెండు తులాల బంగారం నక్లెస్, పావు తులం రెండు బంగారు చైన్‌లు, అర తులం బంగారు ఉంగరం, మరో చిన్న ఉగరం, రెండు తులాల బంగారు బిస్కెట్, బంగారు చెవి కమ్మలు, 12తులాల వెండి పట్ట గొలుసులు, 45వేల రూపాయల నగదు దొంగతనం జరిగిందని ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో సిరిసిల్ల రూరల్ సిఐ సదన్ కుమార్, ముస్తాబాద్ ఎస్ఐ కె.శేఖర్ రెడ్డి టీమ్‌తో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సిసి కెమరాల ఫుటేజీల ద్వారా సాంకేతిక పరిజ్ఞానంతో దొంగతనం చేసింది గంబీరరావుపేట మండలం లింగన్నపేటకు చెందిన అంబటి శ్రీకాంత్‌గా గుర్తించి, దొంగను పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరెస్ట్ వివరాలను సిరిసిల్ల రూరల్ సిఐ సదన్‌కుమార్, ఎస్ఐ శేఖర్ రెడ్డి వెల్లడించారు. నిందితుని వద్ద నుంచి 7 తులాల బంగారు ఆభరణాలను, 12 తులాల వెండిని, 31వేల రూపాయల నగదు, టిఎస్ 23 ఎఫ్ 7967 నెంబర్ గల ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దొంగతనం కేసును సిసి కెమరాలను, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని, చాకచక్యంగా చేధించినందుకు సిఐ సదన్ కుమార్‌ను, ఎస్ఐ శేఖర్ రెడ్డిని, సిబ్బంది చంద్రశేఖర్, రాజ్‌కుమార్, రాజశేకర్‌లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారు.

# రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన కోరా విద్యార్థులు




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** నగరంలోని కోరా ఉన్నత పాఠశాలకు చెందిన రాగిని, శ్రీజ, శరణ్య, యోగేశ్వరి, శ్రీహిత ఈనెల 11వ తేదీన రామడుగు మండలం జూనియర్స్ విభాగంలో జరిగిన హ్యాండ్బాల్ పోటీల్లో పాల్గొని విశిష్ట ప్రతిభను కనబరిచి యోగేశ్వరి, శ్రీహిత రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికయ్యారు. దీనికిగాను పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్ వరప్రసాద్, రాంరెడ్డి, హరికృష్ణ, విద్యార్థులను పుష్పగుచ్ఛం మెమొంటోలతో సత్కరించారు. విద్యార్థులలోని ఆటల పట్ల ఉన్న ఆ శక్తి చూసి చదువుతోపాటు ఆటలు కూడా పిల్లల్లో మానసిక శక్తిని పెంపొందిస్తుందని, ప్రతిరోజు పిఈటీ దుర్గరా దుర్గరాజు ఇస్తున్న శిక్షణను నేర్పరితనాన్ని వినియోగించుకుంటున్నారని విద్యార్థులను, పీఈటీని డైరెక్టరు అభినందనలు తెలిపారు. ఈనెల 15 నుండి 17వ తేదీ వరకు రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు వెళ్లనున్నారని తెలిపారు.

# చెకుముకి సైన్స్ గోడ పత్రిక ఆవిష్కరణ



**చందుర్తి, ప్రభాతవార్త:** జన విజ్ఞాన వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ గోడ పత్రికను వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజం యొక్క అభివృద్ధి సైన్స్ మీద ఆధారపడి ఉందని, ప్రజల్లో నెలకొన్న అంధ విశ్వాసాలను నిర్మూలించాలంటే సైన్స్ ను విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని హేతుబద్ధంగా జీవించాలని అన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు రామరాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పిల్లల్లో సైన్స్ పట్ల అభిరుచి పెంచడానికి జన విజ్ఞాన వేదిక ప్రతి ఏటా చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట నిర్వహిస్తుందని అన్నారు. ఈ పరీక్షలు విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించబడి సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకోవడానికి ఎంతో దోహద పడుతాయని, ఈ జనవరి 19న జరుగబోయే పాఠశాల స్థాయి టాలెంట్ పరీక్షకు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గుర్రం ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి సంపతి రమేష్, ఉపాధ్యక్షులు ప్యారం లక్ష్మినారాయణ కార్యదర్శి మెడపట్ల కిషన్ పాల్గొన్నారు.

# చిగురుమామిడిలో ప్రమాదాలకు నిలయంగా మారిన ప్రధాన రహదారి

**- చోద్యం చూస్తున్న గ్రామ పంచాయితీ, మిషన్ భగీరథ అధికారులు**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల కేంద్రంలోని శివాలయం వీధి సందు, మలుపు రోడ్డు ప్రధాన రహదారి ప్రమాదాలకు నిలయంగా మారిందని, దీనికి కారణం ఎవరని, నిర్లక్ష్యం ఎవరిదని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. పై చిత్రంలో చూడండి అసలే ఇరుకైన ప్రధాన రహదారి రోడ్డు, అటు వైపు లోతైన డ్రెనేజీ కాలువ, ఇటు వైపు మిషన్ భగీరథ, గ్రామపంచాయితీ మంచినీటి గేట్‌వాల్స్, మరో వైపు నిత్య వాటర్ లీకేజీ. ఇన్ని టాస్క్‌ల మధ్యలో ఈ ప్రధాన రహదారి నుండి రోజు వేలాది వాహనాలు, బాటసారులు నడిచి వెళ్ళే మార్గం ఇది. ఇక్కడ నిత్యం వాటర్ లీకేజీని పట్టించుకునే వాళ్ళు లేరు, గేట్ వాల్స్ పగిలి ప్రమాదకరంగా మారినా పట్టించుకునే వాళ్ళు లేరని గ్రామస్థులు ప్రభాతవార్తతో ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా శనివారం రోజున ఇదే ఇరుకైన స్థలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో లంబాడిపల్లి గ్రామానికి చెందిన జిల్లెల రాజేశ్వరి అనే మహిళలను ఆటో ఢీ కొట్టిన ఘటనలో కరీంనగర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చావు బ్రతుకుల మధ్యన ఉన్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు. ఎన్నో ప్రమాదాలకు అడ్డాగా మారిన ఈ స్థలంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని సంబంధిత గ్రామ పంచాయితీ, మండల స్థాయి, మిషన్ భగీరథ అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు. అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న అధికార సమావేశాలతో బాటు పేరుకుపోతున్న ప్రజా సమస్యలను కూడా పట్టించుకోవాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# చిగురుమామిడి వార్త వాట్సప్ గ్రూప్ ఔదార్యం

**- వరి పంట కాలిపోయిన బాధిత కౌలు రైతు కుటుంబానికి సాయం**

**- 70 కిలోమీటర్ల దూరం వెళ్ళి మిత్రులతో కలిసి నగదు సాయం అందజేత**



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** తనకు స్వంత వ్యవసాయ భూమి లేని ఓ నిరుపేద కౌలు రైతు ఎకరాలో వరి పంట వేసుకున్నాడు. ఎన్నో కష్టాల అనంతరం పంట కోత చేతికి వచ్చే టైమ్‌లో కోసి పొలంలో నీరు నిలవడంతో పంటంతా రోడ్డు పక్కకు రోజంతా శ్రమించి ఆర బెట్టి, రాత్రి సమయం కాగానే ఇంటికి వెళ్ళాడు. తిరిగి తెల్లవారు జామున రోడ్డు పక్కకు ఆర బెట్టిన తన వరి పంటను చూసి గొల్లున రోదించాడు. తన వరి పంటను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయంలో నిప్పు వేసి కాల్చివేసిన ధాన్యాన్ని చూసి ఆ కౌలు దంపతులు హృదయవిధారకంగా రోదించిన తీరు ప్రతి ఒక్కరిని కలిచి వేసింది. ఇంతకీ ఇది ఎక్కడ జరిగింది అనుకుంటున్నారా ? వివరాలు ఆరా తీస్తే పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామంలో గత నెల డిసెంబర్‌లో జరిగింది. ఇట్టి సమాచారం సేకరించిన చిగురుమామిడి మండల వార్త వాట్సప్ గ్రూప్ బాధిత కౌలు రైతు తాటికంటి సమ్మయ్య కుటుంబానికి తోచినంతలో ఆత్మీయ ఆర్థిక సాయాన్ని అందించాలని తలచి గ్రూపు మిత్రుల ఔదార్యంతో అమౌంట్‌ను కలెక్టు చేసి ఆదివారం రోజున 70 కిలోమీటర్ల దూరం సమ్మయ్య గ్రామమైన వెన్నంపల్లి గ్రామానికి వెళ్ళి గ్రామ సర్పంచ్ కాసం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ ఆర్థిక నగదు సాయం 21,800 రూపాయలు అందిచడం జరిగింది. ఆత్మీయ సాయాన్ని అందించిన వాట్సప్ గ్రూప్ సభ్యులను బాధిత కుటుంబ సభ్యులతో సహా గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వాట్సప్ గ్రూప్ అడ్మిన్ పత్తెం రమేష్, సభ్యులు ముక్కెర సదానందం, కంది శంకర్, గుజ్జుల తిరుమల్‌రెడ్డి, మ్యాదరవేని ప్రవీణ్‌కుమార్, చట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## ఘనంగా శ్రీగోదా రంగనాయకుల స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం





**ధనుర్మాసంలో గోదాదేవి కళ్యాణం కథ విన్నవారికి పుణ్యం లభిస్తుంది**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** సుందరగిరి గ్రామ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రోజున ధనుర్మాసోత్సవంలో భాగంగా శ్రీగోదారంగనాథుల కళ్యాణ మహోత్సవం వేద మంత్రోచ్ఛరణాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణానికి సంబంధించి ఆలయ ఆవరణంలో ప్రత్యేక మండపాన్ని ఏర్పాటుచేసి, స్వామి వారి ఉత్సవ విగ్రహాలను నూతన వస్త్రాలతో అలంకరించి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం అంతా గోవింద నామ స్మరణలతో మార్మోగాయి. ఈ సందర్భంగా ఉదయ కాలం నుండే సుప్రభాత సేవతో పాటు స్వామి వారికి వేదపండితులు ప్రత్యేక పూజలు ఆచరించారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలను ఆలయ కమిటీ, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గ్రామస్థులు ఎనగంధుల వెంకటయ్య-భూదమ్మ దంపతుల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గందె సంపత్, జూనియర్ అసిస్టెంట్ బూట్ల కవిత, డైరెక్టర్లు గుండెకారి మాధవ్, బొల్లబత్తిని మహేష్, తాళ్ళపెల్లి కిరణ్, శ్రీమూర్తి శ్రీనివాస్, మంథెన మహేందర్, బొల్లం వెంకటలక్ష్మీ, ఆలయ మాజీ చైర్మన్లు కంది తిరుపతిరెడ్డి, తాళ్ళపెల్లి రాజయ్య, అర్చకులు శ్రీనివాసాచార్యులు, సత్యనారాయణాచార్యులు, రమణాచార్యులు తదితరులు పాల్గొన్నారు. ధనుర్మాసంలో గోదాదేవి కళ్యాణం కథ విన్నవారికి కోట్ల జన్మల పుణ్యం లభిస్తుందని ఆలయ అర్చకుల చెబుతున్నారు.

## అయోధ్య శ్రీరామ అక్షింతల శోభయాత్ర

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలంలో లక్కారం అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామ పూజిత అక్షింతల శోభయాత్ర ఆదివారం జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి శ్రీరామ పూజిత అక్షింతలను పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ జంగా తిరుపతిరెడ్డి, వార్డు సభ్యులు స్వరూప సారయ్య, సంపత్, కుమారస్వామి, ఐలమ్మ, మధునయ్య, నరేష్, పోశాలు, లక్ష్మి, నాగరాజు, లక్ష్మి, శ్రీనివాస్, స్వరూప, రాజ్‌కుమార్, గ్రామ పెద్దలు రమేష్, కుమార స్వామి, కుమార్, చంద్రమౌళి, బుచ్చయ్య, సదానందం, రవి, రమేష్, చంద్ర రెడ్డి, మహిపాల్ రెడ్డి, రవి, రాజబాపు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీగోదారంగ నాయకుల కళ్యాణం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని అతిపురాతనమైన ఆలయం శ్రీవేంకటేశ్వరాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శ్రీగోదారంగనాయకుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు బీర్నంది నరసింహమూర్తి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఉదయం ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణంలో భాగంగా భక్తుల కోలాటం, చిన్నారుల నృత్యాలు, శ్రీవేంకటేశ్వర భజన మండలిచే భజనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

**జువ్వాడి ప్రత్యేక పూజలు**

పట్టణంలోని అతిపురాతనమైన శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీగోదారంగనాథుల కళ్యాణంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు బీర్నంది నరసింహాచారి జువ్వాడిని శాలువాతో ఘనంగా సన్మానించి, స్వామివారి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ , యూత్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి, నాయకులు నర్సయ్య, వెంకటేష్, రంజిత్, నర్సయ్య, అమరేందర్, భూమయ్య, సాయికృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త

## కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అడ్వైజర్‌గా రమేష్ నియామకం

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకుల ఏ సమస్యలున్నా వాటి పరిష్కారం కోసం సలహాదారునిగా న్యాయవాది కస్తూరి రమేష్‌ను నియమిస్తున్నట్లు కోరుట్లనియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రమేష్ మాట్లాడుతూ కోర్టు సంబంధిత, పార్టీ చెందిన నాయకులు న్యాయపరమైన సలహాలు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు నయీం, కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, నాయకులు ఆడెపు మధు, సంగ లింగం, నర్సయ్య, రిజ్వాన్‌లు పాల్గొన్నారు.

## నేడు సంక్రాంతి ముగ్గుల పోటీలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్‌లో నేడు యువ సంకల్పన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సోమవారం ఉదయం ఐదు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటలోపు తమ ఇంటి ముందు వేసిన ముగ్గును ఫోటో తీసి పంపాలని, అందులో మంచి ముగ్గును గుర్తించి మొదటి బహుమతిగా 3వేలు, రెండవ బహుమతిగా రెండు వేలు, మూడో బహుమతిగా వెయ్యి రూపాయలను అందించడం జరుగుతుందని తెలిపారు.

## ఘనంగా గోదా రంగ నాయకుల కల్యాణం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన నాంపల్లి లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో ఆదివారం వైభవంగా గోదా రంగ నాయకుల కళ్యాణం నిర్వహించారు. వేదికపై స్వామివారి ఉత్సవ మూర్తులను అందంగా అలంకరించి, కళ్యాణ తంతు జరిపారు. స్వామివారి కళ్యాణంలో భక్తులు, నాంపల్లి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని,కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం అన్నదానం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయాధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రీడాస్ఫూర్తి అవసరం

**ఎస్ఐ నాగుల్ మీరా ఖాన్**

పినపాక, జనవరి 14, ప్రభాతవార్త



పండుగల సందర్భాలలో గ్రామాల్లో నిర్వహించే క్రీడలు మంచి ఆహ్లాదకర వాతావరణానికి దోహద పడతాయని ఇ.బయ్యారం ఎస్ఐ నాగుల్ మీరా ఖాన్ అన్నారు. ముఖ్యంగా యువతలో స్నేహభావం పెరుగుతుందన్నారు. మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌కు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానిన పెంపొందింప జేస్తాయని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో సైతం పాల్గొనాలన్నారు. ప్రతి సంవత్సరం సీతంపేట, ఉప్పాక గ్రామాల్లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. ఆటలో గెలుపు ఓటములు సహజమని క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో మెలగాలని సూచించారు. అనంతరం గెలిచిన జట్టుకు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ షీల్డును ఎస్ఐ నాగుల్ మీరా ఖాన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొండగట్టు వద్ద అగ్ని ప్రమాదం

**చెప్పుల దుకాణం దగ్ధం**

మల్యాల, ప్రభాత వార్త:

కరీంనగర్ - జగిత్యాల ప్రధాన మార్గంలోని మల్యాల మండల పరిధిలో గల కొండగట్టు దిగువ స్టేజీ వద్ద గల ఓ చెప్పుల దుకాణంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి సుమారు నాలుగు లక్షల విలువైన ఆస్తి నష్టం జరిగింది. ఆదివారం ఉదయం జరిగిన ఈ ఘటనలో శంకర్ అనే వ్యక్తికి చెందిన దుకాణంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం వల్ల మంటలు వ్యాపించి అందులోని సుమారు నాలుగు లక్షల విలువైన చెప్పుల దుకాణం సామాగ్రి కాలిపోయినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని అనుమానిస్తున్నారు.

# భార్య కాపురానికి రావడం లేదని

**మెడ కోసుకొని భర్త ఆత్మహత్యయత్నం..**

**-కరీంనగర్‌లో చికిత్స పొందుతున్న బాధితుడు**

**-నిజామాబాద్‌లో ఘటన**

కోనరావు పేట,ప్రభాతవార్త:

మూడు నెలలుగా భార్య కాపురానికి రావడంలేదని మనస్థాపం చెందిన భర్త బ్లేడ్‌తో మెడ కోసుకోని ఆత్మహత్య యత్నం చేసుకున్న ఘటన కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తాళ్లపల్లి సత్తయ్యగౌడ్(41) అనే వ్యక్తి బ్లేడ్‌తో మెడ కోసుకోని ఆత్మహత్య యత్నంకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉందని కరీంనగర్ తరలించాలని వైద్యులు సూచించారు. కాగా సిద్దిపేటకు చెందిన సరితతో పదిహేనేండ్ల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. భార్య కుట్టుమిషన్ పనులు చేసుకుంటూ కుటుంబ పోషణలో పాలుపంచు కోగా, సత్తయ్యగౌడ్ కూలీపనులకు వెళ్లెవాడు. కాగా కొంత కాలంగా మద్యానికి బానిసైనా సత్తయ్య కుటుంబాన్ని పట్టించుకోకపోవడంతో కుటుంబంలో కలహాలు మొదలయ్యాయి. దీంతో సత్తయ్య గౌడ్ గతంలో ఒకసారి పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. మూడు నెలల క్రితం భార్య సరిత పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నంకు పాల్పడింది. దీంతో సరిత కుటుంబ సభ్యులు వారి ఇంటికి తీసుకువెళ్లారు. పది రోజుల క్రితం భార్య కాపురానికి రావాలని తిరిగి పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నంకు పాల్పడ్డాడు. నాలుగు రోజుల క్రితం ఆరోగ్యం కుదుటపడ్డ సత్తయ్యగౌడ్ తిరిగి బ్లేడ్‌తో మెడ కోసుకోని ఆత్మహత్య యత్నానికి పాల్పడడంతో కుటుంబ సభ్యులు సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించి, వైద్య సేవలందిస్తున్నారు. కాగా పరిస్థితి విషమంగా ఉందనీ వైద్యులు సూచించినట్లు తెలిపారు. ఈ విషయమై సంఘటన స్థలానికి ఎస్సై డి.అంజనేయులు విచారణ జరుపుతున్నారు.



## ఇద్దరి అంధులకు వెలుగులు ప్రసాదించిన నేత్రదాత గొర్ల శ్రీనివాస్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రానికి చెందిన గొర్ల శ్రీనివాస్ మృతి చెందగా ఆయన నేత్రాలను దానం చేస్తే ఇద్దరి అంధులకు చూపును ప్రసాదించవచ్చని సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. అందుకు కుటుంబ సభ్యులు అంగీకరించగా ఎల్‌విపి గోదావరిఖని ఐ బ్యాంక్ కు తరలించారు. దు:ఖంలో కూడా మరో ఇద్దరి అంధులకు వెలుగులు ప్రసాదించుటకు ముందుకు వచ్చిన భార్య లక్ష్మి, కుమారుడు విష్ణు, కూతురు మౌనిక లకు, ప్రోత్సాహించిన బండారి కుమార్, బుద్దే మొగిళి, గొర్ల శ్రీనివాస్ లకు సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టి. శ్రవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, రమేష్, పృథ్వీరాజ్, వాసు, సారంగం, డాక్టర్ వేణు, కె. మల్లేశం, సంతోష్, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు తానిపర్తి విజయ లక్ష్మి, బంక కళావతి, కోశాధికారి మనీషా అగర్వాల్, ప్రతినిధి వేణుగోపాల్ త్రివేది అభినందనలు తెలిపారు.

# ఘనంగా భోగి పండగ సంబురాలు - హాజరైన ఎమ్మెల్యే విజ్జన్న

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

మండలంలోని భోగి పండుగ సంబురాలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని గాంధీనగర్‌లో భోగి, సంక్రాంతి సంబురాల్లో మహిళలు, యువకులు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, చిన్నారుల కోలాటాలు అందరినీ అలరించాయి. గాంధీనగర్‌లోని ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో చేపట్టిన భోగి కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ముఖ్య అతిథిగా హాజరై భోగి మంటలను వెలిగించి, సంబురాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే సిరులు తెచ్చే పండుగ అని, గాంధీ నగర్ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో భోగి పండుగ సంబరాలను ఏర్పాటు చేసుకొని నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని, ఇంటిల్లిపాదికి ఆనందాన్నిచ్చే పండుగ ముఖ్యంగా



గ్రామీణ ప్రాంతాల్లో రైతు కుటుంబాల్లో అత్యంత ఆనందంగా జరుపుకునే పండుగ అని, భోగ భాగ్యాలు తెచ్చే పండుగ భోగి పండుగ అని, ప్రజలంతా సుఖ సంతోషాలతో భోగి మంటలు వేసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, యూత్ సభ్యులు తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి రూ.5లక్షల చెక్ అందజేత



గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో పారిశుధ్య విభాగంలో పని చేసే కాకతీయనగర్‌కు చెందిన పారిశుధ్య కార్మికుడు ఐలా సందీప్ కుమార్ విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందగా, 5లక్షల రూపాయల చెక్ మంజూరు అయ్యింది. ఈ మేరకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సందీప్ కుమార్ భార్య ఐలా పావనికి చెక్‌ను ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సతీమణి మనాలీ ఠాకూర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, పాతపల్లి ఎల్లయ్య తదితరులున్నారు.

## రంగ నాయక స్వామి కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే



గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని గంగానగర్‌లోని రంగ నాయక స్వామి దేవాయలంలో ఆదివారం జరిగిన రంగ నాయక స్వామి కల్యాణ మహోత్సవంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మనాలీ ఠాకూర్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. రామగుండం నియోజక వర్గ ప్రజలను స్వామివారు సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని వేడుకున్నారు. ఈ ఎమ్మెల్యే దంపతులను శాలువా కప్పి సన్మానించారు.

## మండల బిజెపి అధ్యక్షుడిగా శ్రీధర్ రావు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



బిజెపి పార్టీ తంగళ్ళపల్లి మండల అధ్యక్షులుగా వెన్నమనేని శ్రీధర్ రావు నియామకం అయ్యారు. శ్రీధర్ రావుకు బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ నియామకపు పత్రాన్ని అందజేశారు. శ్రీధర్ రావు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎంపీ బండి సంజయ్, జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు రేగుల మల్లికార్జున్, రెడ్డబోయిన గోపి, సీనియర్ నాయకులు రేగులపాటి శుభాష్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. మండల బిజెపి అధ్యక్షుడిగా నియామకమైన శ్రీధర్ రావుకు బిజెపి నేతలు పూలమాలలు వేసి స్వీట్లు తినిపించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులను అందజేత



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలంలోని మల్లాపూర్, పాపయ్యపల్లె గ్రామాల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించగా, గెలుపొందిన విజేతలకు కాంగ్రెస్ నేత సత్తు శ్రీనివాస్ రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ ముగ్గుల పోటీలను మల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నేత ఎడ్ల తిరుపతి, పాపయ్య పల్లె గ్రామంలో సాయి ప్రసాద్‌లు నిర్వహించారు. మల్లాపూర్ గ్రామంలో మొదటి విజేతగా తాటిపల్లి మాధవి, రెండో విజేతగా గుడిసెల లత నిలిచారు. పాపయ్యపల్లి గ్రామంలో మొదటి బహుమతి గోగు రేవతి, రెండో బహుమతి బొజ్జ తేజ, మూడో బహుమతి గంభీరావుపేట అశ్వినిలు నిలువగా, వీరందరికీ శ్రీనివాస్ రెడ్డి బహుమతులతోపాటు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ సందర్భంగా బహుమతులను అందించిన శ్రీనివాస్ రెడ్డికి మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ ఉప సర్పంచ్ రామచంద్ర రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ మునిగెల రాజు, మందాటి తిరుపతి యాదవ్, రామ చంద్ర రావు, బాబు, వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నాగయ్య గౌడ్, గ్రామ యూత్ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, రాజిరెడ్డి, గ్రామస్తులు, మహిళలు తదితరులున్నారు.



## సారంపల్లిలో వాలీబాల్ పోటీలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలంలోని సారంపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ యువతకు మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ల భరత్ గౌడ్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు జడ్పిటిసి పుర్మని మంజూల లింగారెడ్డి మొదటి బహుమతి 5వేల రూపాయలు, రెండో బహుమతి 2500 రూపాయల నగదుతోపాటు బహుమతులను అందజేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా యువతకు తన సొంత ఖర్చుతో వాలీబాల్ పోటీలు నిర్వహించిన జడ్పిటిసి పుర్మని మంజూల లింగారెడ్డికి గ్రామ యువకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు, గ్రామ ఉప సర్పంచ్ గుండి పరుశ రాములు, గుగ్గిళ్ల శ్రీకాంత్, పరుశ రాములు, గుగ్గిళ్ల రాము, అభిషేక్, ప్రణయ్, రాజేశ్వర్ రావు, గ్రామ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

## క్రీడలతో స్నేహభావం పెంపొందించుకోవచ్చు: ఎస్ఐ



కోనరావుపేట,ప్రభాతవార్త:

క్రీడలతో స్నేహభావం పెంపొందించుకోవచ్చనీ ఎస్సై డి.అంజనేయులు పేర్కొన్నారు. ఆదివారం కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలో పోలీస్ డిపార్ట్‌మెంట్ సభ్యుల ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించగా, ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై డి.అంజనేయులు విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో ఇతర గ్రామాలతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. అదేవిధంగా యువకులు సైతం విద్యతో పాటు క్రీడల పట్ల శ్రద్ధ కనబరచాలన్నారు. క్రీడలతో మానసికోల్లాసంతో పాటు మానిసిక స్థైర్యం పెంపొందించుకోవచ్చన్నారు. ఈవిధంగా ప్రతి గ్రామంలో క్రీడల పోటీలు నిర్వహించుకోవాలని, ప్రస్తుత పరిస్థితుల్లో యువకులు సెల్‌ఫోన్‌లోనే కాలమంతా గడుపుతున్నారని, దానితో యువకుల లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే జీవితంలో ఏదైనా సాధించవచ్చన్నారు. ఈపోటీలు నిర్వహించిన నిర్వహలను ఆయన అభినందించారు. ఈ పోటీలు 12 జట్లు పాల్గొనగా, మొదటి బహుమతి రూ.3016లు మామిడిపల్లి జట్లు, రెండో బహుమతి రూ.2016లు వట్టిమల్ల జట్టులు గెలుపొందన్నారు. విజేత జట్లకు ట్రోఫీలతో పాటు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము స్వప్న, నాయకులు బానోత్ అధ్యక్షుడు నరేష్‌నాయక్, గుండా వెంకటేష్, లక్కం వంశీకృష్ణ, గుండె నరేష్,వద్నాల సృజన్‌లు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వృద్ధుడికి గాయాలు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండలం బదనకల్ స్టేజ్ వద్ద సిద్దిపేట నుంచి వస్తున్న కారు బదనకల్ స్టేజ్ వద్ద ద్విచక్ర వాహనంపై వస్తున్న మాటేండ్ల బంజేరుపల్లి గ్రామానికి దొందడి మల్లయ్య అనే వృద్ధున్ని శనివారం సాయంత్రం ఢీకొట్టింది. దీంతో మల్లయ్య కుడి కాలు మడమకు గాయాలు అయ్యాయి. దీంతో హుటాహుటిన మల్లయ్యను సిరిసిల్లలోని సురక్ష ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ చిన్ని అజయ్‌గా తెలిసిందని మల్లయ్య భార్య దొండడి లక్ష్మి ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో అతనిపై ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

## యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగా చరణ్ నియామకం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

మండల యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడిగా చింతల ఠానా గ్రామానికి చెందిన మేడకొక్కుల చరణ్ యాదవ్‌ను నియమిస్తున్నట్లు జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఆసరి బాలరాజు యాదవ్ తెలిపారు. యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడిగా నియామకమైన చరణ్ యాదవ్‌ను జిల్లా ఉపాధ్యక్షుడు మిరాల శ్రీనివాస్ యాదవ్, ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, బస్వాపూర్ గ్రామ ఉప సర్పంచ్ సత్తు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఆత్మకూరు చంటి యాదవ్, సిరిసిల్ల మహేష్‌లు శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

# ఓదెల మల్లన్న సన్నిధిలో అందుబాటులోకి కోనేరు

**- ఆనందం వ్యక్తం చేస్తున్న భక్తులు**

**ఓదెల, ప్రభాత వార్త:** పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవాలయంలో కోనేరులో స్నానం చేయటానికి భక్తులకు అందుబాటులో తీసుకువచ్చిన ఆలయ చైర్మన్ మేకల మల్లేష్ యాదవ్ పాలక మండలి సభ్యుడు ఈ సందర్భంగా పాలకవర్గం సమావేశం నిర్వహించి భక్తుల సౌకర్యం కొరకు దేవాలయంలో చేసే అభివృద్ధి పనుల గురించి సమీక్షించి పలు తీర్మాణాలు చేశారు. భక్తులకు స్నానపు గదులు ఏర్పాట్లు, ఆలయ అర్ధ మండపం, మండపం మరమ్మత్తుల గురించి ఆలయ ప్రాంగణంలో సులభ్ కాంప్లెక్స్ ఏర్పాట్ల గురించి చర్చ, భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చిన కొనేరు ని పరిశీలించిన ఆలయ పాలక మండలి సభ్యులు, కొనేరు చుట్టూ భక్తుల భద్రత కోసం ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. చైర్మన్ మేకల మల్లేశం యాదవ్ అలాగే పాలకవర్గం సభ్యులు, దేవాలయం అభివృద్ధి కృషి చేస్తున్నారని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ బి. సదయ్య, ఆలయ ధర్మకర్తలు ఆరెల్లి మొండయ్య, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, కనికిరెడ్డి సతీష్, బత్తుల రమేష్,



కర్రె కుమారస్వామి, చింతం వెంకట స్వామి, చింతం మొగిళి, రాపర్తి మల్లేష్ గౌడ్, గంప కిషోర్, రౌతు స్వర్ణలత జలపతి, మూడేత్తుల శ్రీనివాస్, ప్రధాన అర్చకులు డి. వీరభద్రయ్య, ఆలయ అధికారులు, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పార్లమెంట్‌లో ఈసారి త్రిముఖ పోరు తప్పదా ?

**- సమాయత్తమవుతున్న 'కాకా' మనవడు వంశీకృష్ణ**

**- కాంగ్రెస్ ఖాతాలో వేయడానికి వ్యూహాత్మకంగా వివేక్ అడుగులు**

**- కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి మార్క్ చూపించాలన్న ఆరాటం**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆచి తూచి అడుగులు వేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో మూడు ప్రముఖ పార్టీలు కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ, బిఆర్ఎస్ పార్టీలు పెద్దపల్లి నియోజక వర్గం పట్ల ప్రతిష్టాత్మకంగా చూస్తున్నారు. రాష్ట్ర శాసన సభ ఎన్నికల అనంతరం మూడు ప్రముఖ రాజకీయ పార్టీలు పెద్దపల్లి నియోజక వర్గంపై దృష్టి సారించినట్లు కనిపిస్తుంది. పెద్దపల్లి పార్లమెంట్ (ఎస్సీ) నియోజక వర్గంలో 1962, 1967లో జరిగిన ఎన్నికలలో రెండు పర్యాయాలు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంఆర్.కృష్ణ వరుస విజయాలు సాధించారు. ఆ తరువాత 1971లో తెలంగాణ ప్రజా సమితి అభ్యర్థిగా, 1977లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వి.తులసి రాం కూడా రెండు సార్లు వరుస విజయాలు సాధించారు. ఆ తరువాత 1980లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కోదాటి రాజమల్లు విజయం సాధించారు. తిరిగి 1984లో జరిగిన ఎన్నికలలో స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గొట్టే భూపతి విజయం సాధించారు. ఇక ఆ తరువాత జరిగిన 1989, 1991, 1996 మూడు ఎన్నికలలో వరుస విజయాలతో జి.వెంకటస్వామి హ్యాట్రిక్ సాధించాడు. తిరిగి 1998, 1999లలో జరిగి రెండు ఎన్నికలలో టిడిపి అభ్యర్థిగా డాక్టర్ చెలిమల సుగుణ కుమారి వరుస విజయాలు సాధించారు. ఆ తరువాత జరిగిన 2004 ఎన్నికలలో తిరిగి జి.వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలుపొంది కాంగ్రెష్ పార్టీ జెండాను పెద్దపల్లిలో పాతారు. మళ్లీ 2009లో జరిగిన ఎన్నికలలో జి.వెంకటస్వామి తనయుడు డాక్టర్ జి.వివేక నందా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులుగా గెలుపొంది రాజకీయ అరంగేట్రం చేశారు. కానీ ఆ తరువాత రాష్ట్రంలో ప్రజలలో వచ్చిన తెలంగాణ సెంటిమెంట్ దెబ్బతో 2014, 2019 సంవత్సరాలలో జరిగిన ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు బాల్క సుమన్, బోడ కుంట వెంకటేష్ ఎన్నికయ్యారు. 1962 నుంచి పార్లమెంట్ నియోజక వర్గం ఏర్పాటు జరిగిన నాటి నుంచి కూడా ప్రజలలో వచ్చిన తెలంగాణ సెంటిమెంట్, ప్రాంతీయ పార్టీల గాలులలో మినహాయిస్తే మొత్తం జరిగిన ఎన్నికలలో జాతీయ కాంగ్రెస్ పార్టీ విజయమని, మనకు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల చరిత్ర చెప్పుతుంది. ఇప్పుడు దేశంలో జరుగనున్న 18వ లోక్ సభ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ పవనాలు కనిపిస్తున్నాయి. 2023



డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కూడా పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గంలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలలో కూడా కాంగ్రెస్ పార్టీ ఇంత వరకు జరగని విధంగా ఏడు నియోజక వర్గాలలో పెద్దపల్లి, రామగుండం, మంథని, ధర్మపురి, మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి నియోజక వర్గాలలో కూడా అత్యధిక మెజారిటీ 3,07,820 ఓట్లు అధికంగా సాధించి పార్లమెంట్ ఎన్నికలలో కూడా విజయం మాదే అంటూ సవాల్‌గా నిలిచింది. ఈ క్రమంలో పెద్దపల్లి పార్లమెంట్‌లో అత్యధిక పర్యాయాలు విజయం సాధించి కేంద్రంలో కార్మిక శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు నిర్వహించిన స్వర్గీయ వెంకటస్వామి కుటుంబ సభ్యులు స్వయంగా వెంకటస్వామి మనువడు జి.వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించి, రాజకీయ అరంగేట్రం చేయడానికి అత్యంత ఉత్సాహంగా ఇప్పటికే తనదైన శైలిలో రాజకీయ అడుగులు వేస్తున్నారు. వంశీకృష్ణకు పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం కూడా సూచన ప్రాయంగా అంగీకరించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి నిలపడానికి కాకా కుటుంబ సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, చెన్నూరు ఎమ్మెల్యే జి.వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి జి.వినోద్ తదితర ప్రముఖులు అత్యంత ఆసక్తిగా రాజకీయ పరిణామాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది.

# పొన్నంను కలిసిన కెకె మహేందర్ రెడ్డి

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్ర రవాణ, బిసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి కలిశారు. ఆదివారం మంత్రి పొన్నం ప్రబాకర్ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు. పొన్నం వేములవాడకు రావడంతో కెకె మహేందర్ రెడ్డితో పాటు నియోజకవర్గంలోని నాయకులు తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ అద్యక్షుడు చొప్పదండి ప్రకాష్, నాయకులు గడ్డం నర్సయ్య, గొనె ఎల్లప్ప, వెల్ముల తిరుపతి రెడ్డి, పాలిస్టర్ అసోసియేషన్ అద్యక్షులు మండల సత్యం, కౌన్సిలర్ ఎల్దండి దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.





# యువకులకు కబడ్డీ పోటీలు

**ముత్తారం, ప్రభాతవార్త:** సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముత్తారం మండలం పోతారం గ్రామంలో సర్పంచ్ నెత్తెట్ల మహేందర్ ఆధ్వర్యంలో యువకులకు కబడ్డీ పోటీలను సోమవారం నిర్వహించారు. ఈ పోటీలకు ఆర్గనైజర్‌గా సంగెం వెంకట రాజం వ్యవహరించారు. పోటీల్లో మొత్తం 4 జట్లు తలపడ్డాయి. ఉప్పు హరీష్ ప్రథమ బహుమతి సాధించగా, 3వేల రూపాయలను ఊట్ల వెంకటేష్ టీం ద్వితీయ బహుమతి సాధించగా 2వేల రూపాయల నగదు బహుమతిని సర్పంచ్ నెతెట్ల మహేందర్ అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుడూరి నరేందర్, సంగెం వెంకట రాజం, క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీ 2 ఏరియాను సందర్శించిన డైరెక్టర్ ఆపరేషన్స్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియాను సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ ఆదివారం సందర్శించారు. వకీలుపల్లి గని జీవిత కాలం పెంచుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. వారు ముందుగా వకీలుపల్లి గని ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గని పని స్థలాలను పరిశీలించి, కంటిన్యూస్ మైనర్, ఎల్‌హెచ్‌డి యంత్రాల ద్వారా ఉత్పత్తి పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం ఓసిపి 3 ఫేజ్ 2లో ఓవర్ బర్డెన్ తొలగించే గుత్తేదారులతో మాట్లాడి బొగ్గు అవసరాల దృష్ట్యా ఉత్పత్తికి అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. అక్కడ నుంచి ఓసిపి 3 వ్యూపాయింట్ ద్వారా పని స్థలాలను పరిశీలించి, ఉత్పత్తి మెరుగుదలకు చేపట్టాల్సిన పనులపై ఏరియా అధికారులకు తగు సూచనలు చేశారు. రాబోయే రెండు నెలల కాలంలో వార్షిక లక్ష్యాల సాధనకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా చూడాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వారి వెంట జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, వకీలుపల్లి గని అఫిషియేటింగ్ ప్రాజెక్ట్ అధికారి బచ్చ రవీందర్, డిజిఎం సివిల్ ధనుంజయ, వకీలుపల్లి గని మెనేజర్ రవి కిరణ్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సేఫ్టీ అధికారి రాంకుమార్, సర్వే అధికారి అఫ్సర్‌పాషా, ఏరియాలోని తదితర అధికారులున్నారు.




వార్త
విలేకరులు
కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, బీర్‌పూర్, భీమారం
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్, కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్, హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం

సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# మెట్‌పల్లి ఎక్సైజ్ సిఐపై బదిలీవేటు



**మెట్‌పల్లి – ప్రభాతవార్త :** ఇటీవల వైరలైన ఎక్సైజ్ అధికారి – బార్ భాగస్వామి ఆడియో సంఘటనలో భాగంగా మెట్‌పల్లి ఎక్సైజ్ సిఐ రాధపై ఉన్నతాధికారులు బదిలీ వేటు వేశారు. మెట్‌పల్లి సిఐతో మద్యం విక్రయాల గురించి జరిపిన ఫోన్ సంభాషణను ఓ బార్ భాగస్వామి సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్ అయిన సంగతి తెలిసిందే. అందులో సిఐ ముఖ్యంగా ఉన్నతాధికారులకు సంబంధించిన మామూళ్ళ గురించి ప్రస్తావించడం, బెల్టు దుకాణాలకు కేవలం వైన్‌షాపుల గురించి మాత్రమే విక్రయించాలనడం... మంత్రికి, కమీషనర్‌కు ఫిర్యాదు చేసిన తనకు ఏమి కాదని అనడం వంటి వివాస్పద వాఖ్యలు ఉన్నాయి. దీనిని సీరియస్‌గా తీసుకున్న ఉన్నతాది. కారులు..ఆమెను కమీషనర్ కార్యాలయానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులను జారీచేశారు. ఆమె స్థానంలో పెద్దపల్లి ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐగా విధులునిర్వర్తిస్తున్న వినోద్‌రాథోడ్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ విషయాన్ని కరీంనగర్ డెప్యూటీ కమీషనర్ విజయ్ భాస్కర్‌రెడ్డి ధృవీకరించారు.

# బెల్లం అమ్మకాలపై అభయమేనా..?

-యద్దేశ్చగా జాతరలో అమ్మకాలు సాగిస్తున్న నిర్వహాకులు -గతంలో కంటే ఈసారి పెరిగిన అమ్మకాల షాపులు -దుకాణదారులను కలుసుకున్న ఎక్సైజ్ అధికారులు -ఏదేమి చోద్యమో అంటున్న పలువురు ప్రజాప్రతినిధులు -అసలు దారులు ఎవ్వరో అనేది ప్రశ్నార్ధకమా .. టెండర్లు జరిగాయా ?




**మేడారం, ప్రభాతవార్త :** మహాజాతరలో బెల్లం అమ్మకాలు అభయం ప్రకారం జరుగుతున్నాయా .. లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. జాతరలో మాత్రం షాపులు బాగా వెలిశాయని అంటున్నారు. గతంలో కంటే ఈ సారి పెరిగిన అమ్మకాలు అనే ఆరోపణలు వస్తున్నాయి. ఎక్సైజ్ శాఖ కన్నుసన్నల్లో మాత్రమే నడుస్తున్నాయనే విమర్శలు వస్తున్నాయి. దుకాణదారులతో కలిసి నడిపిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఎక్సైజ్ అధికారులకు తెలియకుండా సాగడం అనేది కాదనే వాదనలు వినిపిస్తున్నాయి. దుకాణాల యజమానులతో ఎక్సైజ్ శాఖ అధికారులంతా కలిసి ముచ్చట చేసిన అనంతరమే ఆ విషయాలు తెలుసుకుని అభయం ఇచ్చి ఉంటారని ఆరోపిస్తున్నారు. ఆ విషయాలు తెలుసుకుని అభయం ఇచ్చి ఉంటారని అంటున్నారు. లక్షలాది రూపాయల వ్యాపారం వట్టిగా వదిలిపెట్టరనేది వాదనలు గట్టిగా వినిపిస్తున్నాయి. రెండు రోజుల క్రితం అదే ఎక్సైజ్ అధికారులు పట్టి బెల్లం వ్యాపారులతో కలిసి మాట్లాడినట్లు తెలుస్తుంది. అన్ని విషయాలను కూడా బెల్లం వ్యాపారులు ఎక్సైజ్ అధికారుల దృష్టికి తెచ్చినట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికి ఈ నాలుగు రోజుల వరకు అమ్మకాలు చేసే విదంగా మాట్లాడినట్లు తెలుస్తుంది. ఆ తరువాత టెండర్లు ఎవరికి వచ్చాయో అప్పుడు తెలుస్తుంది. ఎండోమెంట్ అధికారుల ద్వారా జరిగే ఆ విషయం ఎలాగో వెలుగులోకి వస్తుందని ఎక్సైజ్ అధికారులు అన్నారు. మీకు మాత్రం ప్రతి విషయాన్ని తెలుపుతామని దుకాణదారుల అధికారులు, ఎక్సైజ్ అదికారులకు చెప్పినట్లు తెలుస్తుంది.

# యాదవజాతి రాజకీయాలలో రాణించాలి



**గార్ల, జనవరి14 ప్రభాతవార్త:** యాదవజాతి యువత విద్యా ఉపాధి ఉద్యోగాలతో పాటు రాజకీయాల్లో రాణించాలని తెలంగాణ యాదవ మహసభ రాష్ట్రఅద్యక్షులు కూరాకుల నాగభూషణం యాదవ్ అన్నారు. సంఘం మహబూబాబాద్ జిల్లా అద్యక్షులు సూత్రపు రాజు అద్యక్షతన ఖమ్మం పట్టణంలో ఏర్పాటు చేసిన సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని సంఘంనాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో బీసి కులాలలో అత్యధిక శాతం జనాభా యాదవులే ఉన్నారన్నారు. కలిసికట్టుగా నడుస్తు సంఘాన్ని చైతన్యం చేస్తు రాజకీయాల్లో ముందువరుసలో నిలబడి తమజాతికి గుర్తింపు తెస్తు రాజకీయాలను శాసించాలని ఆయన పిలుపునిచ్చారు. అందుకు జిల్లా అద్యక్షులు మండల, గ్రామాల అద్యక్ష,నాయకులను సమన్వయం చేస్తు ముందువరుసలో నిలబడే విధంగా బాద్యతలు తీసుకోవాలని సూచించారు. జాలిని చైతన్యం చేయడంలో మానుకోటజిల్లా ముందు వరుసలో ఉండేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని జిల్లా అద్యక్షులు సూత్రపు రాజు అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి తోట నరేష్‌యాదవ్, పట్టణ అద్యక్షులు పెరుగు వేణుయాదవ్, పట్టణ ప్రధాన కార్దయర్శి పెద్దబోయిన రవియాదవ్, చిత్తారి ప్రవీణ్‌యాదవ్, తెల్లబోయిన కృష్ణయాదవ్, తదితరులున్నారు.

## మెట్‌పల్లి వార్త

### ఘనంగా సంక్రాంతి క్రికెట్ సంబురాలు

**4ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :** మండలంలోని వేములకుర్తి, బర్తీపూర్ గ్రామాల్లో ఆదివారం సంక్రాంతి క్రికెట్ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములకుర్తి గ్రామంలో ఎంపిటిసి దేశెట్టి మమత-రాజరెడ్డిలు టోర్నమెంట్ ఏర్పాటు చేయగా రాజరెడ్డిటాస్ వేసి ప్రారంభించారు. గ్రామంలోని8 యువజట్లు పాల్గొని క్రికెట్ ఆడారు. ఈ కార్యక్రమంలో భర్తీపూర్ సర్పంచ్ సంఘం సాగర్, నిర్మల్ జిల్లా కోర్టు పిపి గుడ్ల రామకృష్ణ, యామాపూర్ సహకార సంఘ చైర్మెన్ అంకతి రాజన్న, నాయకులు సున్నం సత్యం, పెంట లింబాద్రి, టోర్నమెంట్ నిర్వహకులు ఆరె నరేంధర్, పట్నం నవీన్, అన్నారపు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

### వర్షకొండలో నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన

**ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో ఆదివారం నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపనను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో నూతంగా నిర్మించిన గుడి నిర్మాణ దాత తాంద్రపేద్దు, విగ్రహదాత జంగిటి ప్రశాంతులు చేపట్టారు. కాగా జంగం విజయ్ ఆధ్వర్యంలో గ్రామంలో పోతురాజుల విన్యాసాలతో నల్ల పోచమ్మ విగ్రహాన్ని ఉరేగింపుగా తీసుకెళ్ళి నూతనంగా నిర్మించిన ఆలయంలో పోతురాజుల విగ్రహాన్ని ప్రతిషి ంచి ప్రాణ ప్రతిష్ట చేశారు. అనంతరం గ్రామస్థులు నల్లపోచమ్మకు ఘనంగా పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దంపతులు దొంతుల శ్యామల తుకారాం, దొమకొండ చిన్నరాజన్న, తాంద్ర ఎర్రన్న, బోయిని గంగాధర్, తాంద్ర శంకర్, తూటుకూర్ల ప్రేమ్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి సీతక్క సహకారంతో గుర్రంపేట సమ్మక్క

సారలమ్మ జాతరను విజయవంతంగా నిర్వహిస్తా
గుర్రంపేట జాతర చైర్మన్ కొండపర్తి సారంగ పాణి
కాంగ్రేస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి

**ములుగు, జనవరి 14, ప్రభాతవార్త :** పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క సహకారంతో వెంకటాపూర్ (భూపాలపల్లి) మండలంలోని గుర్రంపేట గ్రామంలో ఫిబ్రవరి 21 నుండి 24 వ తేదీ వరకు జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతంగా నిర్వహిస్తామని జాతర కమిటీ చైర్మన్ సారంపాణి, కాంగ్రేస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోదూరి రమేష్ అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో వారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా గుర్రంపేట జరిగే మేడారం జాతరను స్థానికుల సహకారంతో నిర్వహిస్తుండటంతో ఈ ప్రాంత భక్తులు సమ్మక్క సారలమ్మ తల్లులను ఎంతో భక్తి శ్రద్ధలతో దర్శనం చేస్కు చల్ల రాజు ఆధ్వర్యంలో పోలీసులు జాతరలో ఎంతో పకడ్బందీగా బందో బస్తు నిర్వహిస్తారని ఆయన వివరించారు. కోరిన కోర్కెలు తీర్చే గుర్రంపేట మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సారంగపాణి, రమేష్‌లు ప్రజలకు పిలుపునిచ్చారు.

### కేశవాపూర్‌లో రాములోరి అక్షింతలు పంపిణీలో

**వెంకటాపూర్, జనవరి 14, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని కేశవాపూర్ గ్రామంలో అయోధ్య రామ మందిరం నుండి వచ్చిన అక్షింతలను హనమాన్ మాల దీక్ష పరులు ఆదివారం ఇంటింటికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పైడాకుల మల్లేశ్, గోవిందు రాజ్ కుమార్, పెరుక నర్సి ంగ రావు, వద్లూరి దేవేందర్, పైడాకుల రవీందర్, తోట రాజు, వేముల నితిన్, మల్లెబోయిన పూర్ణచందర్, పచ్చిమట్ల తిరుపతి, తోట సతీష్, వేముల మురళి, సిరంగి చొక్కారావు, బాషావేని కుమారస్వామి, సిరంగి మహేందర్, డి. సుధాకర్, వెంగల గణేష్, మేకల బాబురావు, జవాజి రమేష్ తదితరులు పాల్గొన్నారు.